

# GVMC e-Newsletter

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation - July 2018*




**AP State Urban Green & Beautification Corporation Announced First Rank Award among Ulbs For The Year 2017 to GVMC For Showing Best Performance In maintaining Urban Greenery & maintenance of parks in all categories by Honorable CM.**



**Honble Minister for MAUD Dr P.Narayanan, HRD Minister Ganta Srinivasa Rao Reviewing On Urban Housing and Smart Citys at Gvmc**

## నగర పరిధిలో 57499 గృహాల నిర్మాణానికి శ్రీకారం

- రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధిశాఖామాత్యులు
డా.పి.నారాయణ

- 57499 గృహాల నిర్మాణానికి శ్రీకారం
- ల్యాండ్ పూలింగ్ ద్వారా స్థల సేకరణకు చర్యలు
- ప్రభుత్వ ఉత్తర్వువెలువడిన నెలరోజుల్లోగా సేకరణ
- 400 ఎకరాల నుండి 500 ఎకరాల సమీకరణకు అవకాశం
- అదనంగా యం.ఎల్.ఏలు కోరిన 30 వేల గృహాల ప్రతిపాదన
- స్మార్ట్‌సిటీ పనులను సమీక్షించిన మంత్రి నారాయణ
- డిశంబరు 31 లోగా స్మార్ట్‌సిటీ పనులు పూర్తి చేయండి

జివియంసి పరిధిలో బలహీనవర్గాలకు 57499 గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డా.పి.నారాయణ పేర్కొన్నారు. కౌన్సిల్ హాలులో శుక్రవారం అర్బన్ హౌసింగ్, ల్యాండ్ పూలింగ్, స్మార్ట్‌సిటీ కార్యక్రమాల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా మంజూరైన గృహాలలో 57499 గృహాల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. మిగిలిన గృహాలు నిర్మాణం చేపట్టడానికి భూలభ్యత ఆటంకంగా మారినట్లు వివరించారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా స్థలసేకరణ జరపాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడిన వెంటనే నెలరోజుల్లోగా 400 నుండి 500 ఎకరాల స్థలాల సేకరణకు అవకాశం ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు.

రాష్ట్రమానవవనరులశాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో నిర్మించనున్న 24 వేల గృహాలకు స్థలం కొరత ఉన్నట్లు వివరించారు. స్థలాన్ని సేకరించి గృహ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. ఏ.పి.టిడ్.కో, అర్బన్ హౌసింగ్, జాయింట్ కలెక్టర్ స్థాయిలో మోనిటరింగ్ చేయాలని పేర్కోన్నారు.

జాయింట్ కలెక్టర్ సృజన మాట్లాడుతూ నాలుగు మండలాలకు చెందిన భూములను సర్వేచేసి తుది జాబితా రూపొందిస్తామని వారం రోజుల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించి జనవరి 2019 నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. నెలకు 2500 గృహాల చొప్పున పూర్తి చేయాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్ నాయుడు, శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, బండారు సత్యనారాయణమూర్తి, వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామక్రిష్ణరాజు, పీలాగోవింద సత్యనారాయణలు పలు అంశాలపై సూచనలిచ్చారు.

## చైతన్య స్రవంతి మహిళా స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

- కమిషనర్ హరినారాయణన్

- రాత్రి షెల్టర్ హెూం కు బియ్యం, 30,000 వేలు అందజేత
- అక్షయపాత్ర ప్రతినిధి (అన్న క్యాంటీన్) కు ఒక లక్ష విరాళం
- అక్షయ పాత్ర సంస్థకు రూ.25,000
- నిరాశ్రయులకు గృహలక్ష్మి మేక్స్ సొసైటీ ద్వారా బియ్యం సేకరణ, పంపిణీ
- పేదరికం నుండి వచ్చిన మహిళలు ఆ పస్నులకు వితరణ

- చైతన్య స్రవంతి మహిళా స్వచ్ఛంద సంస్థ సేవలు శ్లాఘనీయం, అభినందనీయమని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో చైతన్యస్రవంతి 30 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా చైతన్యస్రవంతి, గృహలక్ష్మి మేక్స్ సొసైటీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతకు, ఆర్థిక స్వావలంబనకు తార్కాణంగా పేర్కొన్నారు. పేదరికంలో ఉన్న మహిళలు పొదుపు చేసిన బియ్యంను అందజేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా స్వచ్ఛత, కాలుష్య నివారణలో భాగస్వాములైనందుకు అభినందనలు తెలిపారు. ఒక స్వచ్ఛందసంస్థ 30 సంవత్సరాలు నిరంతరంగా సమాజసేవ చేయడం చిన్న విషయం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలో చైతన్యస్రవంతిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ముందుకు రావాలని అభిలషించారు. ఈ సందర్భంగా నైట్ షెల్టర్ హెూంకు బియ్యం, 30 వేల నగదు అక్షయ పాత్ర ప్రతినిధి (అన్న క్యాంటీన్‌కు) ఒక లక్ష అక్షయ పాత్ర సంస్థకు ఇరవై అయిదువేల రూపాయలు చెక్కును పంపిణీ చేశారు.

సంస్థ అధ్యక్షులు డా.షిరీన్ రెహమాన్ చైతన్యస్రవంతి ఏర్పాటు, చేసిన సేవలను గురించి వివరించారు. మాజీ శాసనసభ్యులు యస్.ఏ రెహమాన్, యుసిడి ప్రాజెక్టు డైరక్టర్ డి.శ్రీనివాసన్, లయన్స్ మాజీ గవర్నర్ దుర్గాప్రసాద్ తదితరులు ప్రసంగించారు.

కార్యక్రమంలో కార్యదర్శి కె.అశోక్ కుమారి, వైస్ ప్రెసిడెంట్ జె.విజయశంకర్, గృహలక్ష్మి మేక్స్ సొసైటీ అధ్యక్షులు యం.విజయకుమారి, కార్యదర్శి రుకియా బాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో శతశాతం, 10/10 జి.పి.ఏ లక్ష్యం కావాలి

- డి.యం.ఏ కన్సల్టెంట్ డి.వెంకటేశ్వరరావు
- మున్సిపల్ హెచ్.యం.లు, యు.ఎల్.బి కోఆర్డినేటర్ల ప్రాంతీయ సమావేశం
- ప్రతి ఉపాధ్యాయునికి గంటకు అదనంగా రూ.250 పారితోషికం
- ముందస్తు తరగతులు, అదనపు తరగతులు, మైక్రోషెడ్యూలు ప్రణాళిక అమలు చేయండి
- 2018-19 లో 1500 మంది 10/10 జి.పి.ఏ సాధనకు కృషి
- శతశాతం యస్.యస్.సిలో ఉత్తీర్ణత లక్ష్యం
- విద్యాలయాలు, విద్యారంగం కృషి కమిషనర్ హరినారాయణన్ చలవే

- మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో శతశాతం ఫలితాలు, 10/10 జి.పి.ఏ సాధించడం లక్ష్యంగా అందరు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని డి.యం.ఏ కన్సల్టెంట్ డి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మూడవ జోనల్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాంతీయ (మూడుజిల్లాకు చెందిన ప్రధానోపాధ్యాయ, యు.ఎల్.బి కోఆర్డినేటర్ల) సదస్సు కు బుధవారం ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. ముందస్తు తరగతులు, అదనపు తరగతులు, మైక్రో షెడ్యూలు ప్రణాళికను అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా, యు.ఎల్.బి కో ఆర్డినేటర్లు నిర్వహించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. 2018-19 విద్యా సంవత్సరంలో 1500 మందికి 10/10 జి.పి.ఏ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అన్ని మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో శతశాతం ఫలితాలు సాధించేలా కార్యాచరణతో బాటు నిరంతర శ్రమ, పర్యవేక్షణ అవసరమని వెల్లడించారు.

స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు ప్రాంతీయ సదస్సు లక్ష్యాలను వివరించారు. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) యస్.యస్.వర్మ మాట్లాడుతూ విద్యాలయాల అభివృద్ధి, సుందరీకరణ, విద్యారంగంపై ప్రత్యేక దృష్టితో కమిషనర్ హరినారాయణన్ స్ఫూర్తి దాయకంగా నిలచినట్లు పేర్కొన్నారు. 2017-18 విద్యా సంవత్సరంలో 39 మంది 10/10 జి.పి.ఏ సాధనకు, కార్పోరేట్ విద్యాలయాల తో పోటిపడుతూ మున్సిపల్ పాఠశాలల (జివియంసి) అడ్మిషన్లు పెరగడానికి కమిషనర్ దృష్టి కారణంగా వెల్లడించారు. డిప్యూటి ఎడ్యుకేషనల్ ఆపీసర్ బి.లక్ష్మినరస మాట్లాడుతూ 10/10 జి.పి.ఏ సాధించడంలో పిల్లల కృషి, అధికారులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, ప్రణాళికలు గురించి వివరించారు. రాష్ట్ర అకడమిక్ కో ఆర్డినేటర్ పి.వి.సుబ్బారావు మాట్లాడుతూ గత సంవత్సరం యస్.యస్.సి ఫలితాలు, విశ్లేషణ, 10/10 జి.పి.ఏ తృటిలో తగ్గడానికి గల కారణాలు, తెలిపారు. అన్ని సబ్జెక్టుల వారీగా విశ్లేషణ, పొరపాట్లు గురించి వివరించారు.



**GVMC Incharge Commissioner and V C Vuda Basanth Kumar receiving Award for Smart Campus Project implemented in GVMC MUNICIPAL SCHOOLS from Honble Minister Haradeep singh Puri Minster for Housing and Urban Affairs on Friday.**



**Smt Sheetal Sarin Dy. Commissioner of Income Tax addressing on the e-filing of Tax returns to GVMC Officials & Other staff at conference hall ADCs GVVS Murthy , SS Varma, Incomtax officers were present.**

## ఆదాయపన్ను ఇ-ఫైలింగ్ విధానం సులభం- సురక్షితం

- ఆదాయపన్ను డిప్యూటి కమిషనర్ షీతల్ శరీన్

- ఆదాయ పన్నును ఇ-ఫైలింగ్ ద్వారా చెల్లించండి
- సులభం - సురక్షితం
- ఎప్పుడైనా - ఎక్కడైనా చెల్లించవచ్చు
- ఆదాయపన్ను రిటర్న్‌ను అంతర్జాలం ద్వారా దాఖలుచేయడమే ఇ-ఫైలింగ్
- రూ.5 లక్షల ఆదాయం దాటిన వారికి
- ఆదాయపన్ను రిఫండ్ కోరుకున్నవారికి
- 24 X 7 నిరంతర సేవ
- సకాలంలో ఆదాయపన్ను చెల్లించండి - దేశాభివృద్ధికి దోహదపడండి
- జూలై 31 లోగా రిటర్న్లు దాఖలు చేయండి

ఆదాయపన్నును ఇ-ఫైలింగ్ విధానం ద్వారా చెల్లించడం సులభం, సురక్షితంగా ఆదాయపన్ను డిప్యూటి కమిషనర్ షీతల్ శరీన్ పేర్కొన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో ఆదాయపన్ను చెల్లింపు, రాయితీలు, ఇ-ఫైలింగ్, ఏకగవాక్ష విధానాల గురించి సోమవారం ఆమె అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయ పన్ను రిటర్నును అంతర్జాలం (ఇంటర్నెట్) ద్వారా దాఖలు చేయడమే ఇ-ఫైలింగ్ అని పేర్కొన్నారు. వ్యక్తుల ఆదాయం రూ.5 లక్షలు దాటిన వారు, రిఫండ్ కోరుకొన్న వారికి ఉపకరిస్తుందని వెల్లడించారు. 24 X 7 నిరంతర సేవగా పేర్కొన్నారు. సకాలంలో ఆదాయ పన్ను చెల్లించాలని తద్వారా దేశాభివృద్ధికి దోహదపడాలని కోరారు. జూలై 31 మరియు మార్చి 31 వ తేదీలలోగా ఆదాయపన్ను రిటర్నులను దాఖలు చేయాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జివియంసి అధికారులు, సిబ్బంది అడిగిన పలు సందేహాలకు సమాధానాలిచ్చారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇ-ఫైలింగ్ లాభాలు, విధానం గురించి వివరించారు.

సమావేశంలో అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి, యస్.యస్.వర్మ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, చార్టర్డ్ అకౌంటెంట్ సత్యనారాయణ, అందరు జోనల్ కమిషనర్లు, యస్.ఇలు, ఇ.ఇ లు, ఏ.యం.ఓ.హెచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు. ఇన్‌కంటాక్స్ అధికారులు యం.నాగరాజు, కె.ఎన్.వి.ఎల్ నరశింహం, బి.హెచ్.వి. రామారావులు అధికారులు, సిబ్బంది అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.

## పారిశుధ్య కార్మికులు పిన్‌పాయింట్ ప్రకారం విధులు నిర్వర్తించాలి

- వుడా విసి మరియు ఇన్‌ఛార్జి కమిషనర్ బసంత్‌కుమార్

-7 వ వార్డు కార్యాలయ సందర్శన

- హాజరు పరిశీలన - సిబ్బంది వారీగా హాజరు తనిఖీ

- వార్డుల వారీగా హాజరు అందజేయండి

- నగర పరిశుభ్రతకు దోహదపడేలా విధులు చేపట్టండి

- ఇంట బయట నీరు నిల్వ ఉండకుండా చూడండి


- దోమలపై దండయాత్ర సాగించి అనారోగ్యం రాకుండా చూడండి

- పాడైన భవనాలను తొలగించి పరిశుభ్రతకు సహకరించండి

పారిశుధ్య కార్మికులు పిన్‌పాయింట్ ప్రకారం నిర్దేశించిన విధులు నిర్వర్తించాలని వుడా విసి మరియు ఇన్‌ఛార్జి కమిషనర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 7వ వార్డు కార్యాలయాన్ని సందర్శించి హాజరు పట్టీ పరిశిలించారు. అనంతరం సిబ్బంది ఎవరికి కేటాయించిన ప్రదేశంలో వారు విధులు నిర్వర్తిస్తున్నది లేనిది వ్యక్తుల వారీగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏప్రాన్ ధరించని కార్మికుని ఒకరోజు జీతం కట్‌చేయాలని ఆదేశించారు. జివియంసి అందజేసిన ఏప్రాన్, ఇతర పనిముట్లను సక్రమంగా వినియోగించాలని సూచించారు. వార్డుల వారీగా పారిశుధ్య కార్మికుల హాజరు ప్రతిరోజు ఉదయం అందజేయాలని పేర్కొన్నారు. అందరు అధికారులు, సిబ్బంది నగర పరిశుభ్రతకు దోహదపడేలా విధులు నిర్వర్తించాలని కోరారు.

డెంగూ, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఇంట, బయట నీరు నిల్వ ఉంచకుండా చూడాలని పేర్కొన్నారు. దోమలపై దండయాత్ర సాగించి ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా చూడలలాని కోరారు. అనంతరం మూడవ జోన్ పాత పోస్టాఫీసు వద్ద శిధిలమై చెత్తతో పేరుకుపోయిన జిల్లా అస్యూరెన్స్‌ల రిజిస్ట్రార్ కార్యాలయం సందర్శించి చెత్త వేయడం ద్వారా అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నట్లు అభిప్రాయపడ్డారు. తక్షణం నోటీసు జారీచేసి 48 గంటలలో చర్యలు తీసుకోవాలని సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్‌ను ఆదేశించారు. భవనాన్ని తొలగించి నూతన భవనం లేదా పార్కుగా రూపొందించడానికి ప్రతిపాదించాలని జోనల్ కమిషనర్ చిట్టిబాబుకు సూచించారు.

పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏసిపి నాయుడు, ఏ.యం.ఓ.హెచ్. డా.లక్ష్మితులసి, మూడవ జోనల్ కమిషనర్ చిట్టి బాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్ ఇఇ వెంకటి తదితరులు పాల్గొన్నారు.



***ADC (G) GVVS Murthy reviewing and discussing on real time monitoring system RTMS at Conference Hall***



## గిరి ప్రదక్షిణ యాత్రికులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు

- ఇన్‌ఛార్జి కమిషనర్ బసంత్‌కుమార్

- గిరి ప్రదక్షిణ రూట్‌లో ఏర్పాట్లు పరిశీలన
- ఇ.ఓ రామచంద్రమోహన్‌తో ఏర్పాట్ల పై ఆరా
- వెంకోజిపాలెం, మురళీనగర్, కప్పరాడ, మాధవధారల్లో ఏర్పాట్లు
- కప్పరాడ, సి.ఐ.యస్.ఎఫ్ వద్ద టాయిలెట్ల పై అసంతృప్తి
- యాత్రికులకు అసౌకర్యం లేకుండా చూడాలని ఇ.ఓ కు హితవు

గిరి ప్రదక్షిణ యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇన్‌ఛార్జి కమిషనర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. వెంకోజిపాలెం అయ్యప్పనగర్, మురళీనగర్, మాధవధార, ఎన్.ఏ.డి జంక్షన్‌లలో గిరిప్రదక్షిణ రూట్‌లో టాయిలెట్లు, త్రాగునీరు, పారిశుధ్యంను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సింహాచలం దేవస్థానం ఇ.ఓ రామచంద్రమోహన్ తో ఏర్పాట్లపై ఆరా తీశారు. కప్పరాడ, సి.ఐ.యస్.ఎఫ్ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక టాయిలెట్స్ సక్రమంగా లేవని వాటిని సరిదిద్దాలని ఇ.ఓ కు తెలిపారు. ప్రజలు, భక్తులు క్రమశిక్షణతో గిరి ప్రదక్షిణ నిర్వహించాలని అభిలషించారు.

పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, యస్.ఇ వినయకుమార్, డి.ఇ పద్మజ, ఏ.యం.ఓ.హెచ్ డా.ధవళభాస్కరరావు, ఏసిపి నాయుడు, ఏ.ఇ నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్, నాలుగవ జోనల్ కమిషనర్ రమణమూర్తి, యస్.ఇ వేణుగోపాల్, ఇ.ఇ నరసింహారావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా, డెంగూ నిర్మూలనకు పేసివ్ సర్వైలైన్స్ పై దృష్టి సారించండి

- మూడవ జోన్ ప్రత్యేక అధికారి డి.శ్రీనివాసన్

- అన్ని ఇళ్ళను అణువణువు పరిశీలించండి
- అందరు వార్డు స్పెషల్ ఆఫీసర్లు ఏ.ఎల్.ఓ.నిర్వహించండి
- నివారణ, నిర్మూలన చర్యలు తీసుకోండి
- వార్డులోని అన్ని గృహాలను కవర్ చేయండి
- ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వర్తించండి
- విధులలో నిబద్ధత లేకపోతే వ్యాధులు నివారణ కావు
- తప్పనిసరిగా డ్రైడే పాటించేలా చూడండి
- అందరు సమన్వయంతో వ్యవహరిస్తే డెంగ్యూ, మలేరియా నిర్మూలన

**డెంగ్యూ, మలేరియా నివారణకు దోహదపడండి**

- అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి

- ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్లతో సమావేశం
- విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు జాగ్రత్త చర్యలు
- పాఠశాలల్లోనే ఎక్కువ గంటలు గడుపుతున్న విద్యార్థులకు జాగ్రత్తలు
- వ్యాధుల నివారణ కంటే నిరోధన ఉత్తమం
- లార్వాలను జల్లెడపట్టండి - డెంగూ నిరోధించండి
- ఉపాధ్యాయులు మరింత అప్రమత్తం కావాలి
- డ్రైడేలు పాటించండి - డెంగ్యూను అరికట్టండి

జివియంసి పరిధిలో ప్రబలుతున్న డెంగ్యూ, మలేరియా నివారణకు అందరు దోహదపడాలని అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి పిలుపునిచ్చారు. కాన్ఫరెన్స్ హాలులో శనివారం ప్రైవేటు విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, సైన్స్‌టీచర్లతో డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. డెంగ్యూ, మలేరియా నివారణ, నిరోధానికి ప్రతి ఒక్కరు చైతన్యవంతం కావాలని పేర్కొన్నారు. రోజులో విద్యార్థులు ఎక్కువ సమయం పాఠశాలల్లో గడపడం వలన, పగటి దోమ, టైగర్ దోమ 'అడిస్' బారిన పడే అవకాశం ఉన్నందున పాఠశాల విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని హితవు పలికారు. వ్యాధుల నివారణ కంటే నిరోధన ఉత్తమమైనదిగా పేర్కొన్నారు. దోమల జీవిత కాలం 30 రోజులని, లార్వా కాలం వారం రోజులేనని వెల్లడించారు.

నగంరలోని అన్ని వార్డులకు స్పెషల్ ఆఫీసర్లు, జోన్‌కు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. ఒక్క జివియంసి పనికాదని అందరు ఒక్కటై దోమలపై వివిధ రీతుల్లో దండయాత్ర చేసి లార్వాలను జల్లెడ పట్టడం ద్వారా జ్వరాల నిరోధం జరగాలని కోరారు.

బయాలజిస్ట్ పైడిరాజు మాట్లాడుతూ జివియంసి మలేరియా సిబ్బంది చేపట్టిన చర్యల గురించి వివరించారు. డి.ఇ.ఓ లింగెశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అనేతారతమ్యం లేదని, అందరికి వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున దోమల నిరోధానికి అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు మలేరియా, డెంగూ అలెర్ట్ కార్డును పంపిణీ చేయడం ద్వారా నాలుగు నెలల పాటు దోమల వ్యాప్తికి అనుకూల ప్రదేశాలు, విద్యార్థులు చేయవలసిన అంశాలపై వివరించారు.

డిప్యూటి ఎడ్యుకేషనల్ అధికారి బి.లక్ష్మీనరస ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకు దోమల వ్యాప్తి అరికట్టడానికి చైతన్యవంతం చేస్తున్నట్లు వివరించారు. ఆరోగ్య విశాఖకు అందరు సహకరించాలని కోరారు.



## విశ్రాంత జీవితం హాయిగా, ఆరోగ్యంగా గడపాలి

- అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి

- అందరి విశ్రాంత జీవితం హాయిగా, ఆరోగ్యంగా గడపాలి
- సర్వీసులో చేరిననాడే పదవీ విరమణ తప్పదు
- మీ సేవలు అభినందనీయం

- జివియంసిలో అనేక సంవత్సరాలు విధులు నిర్వర్తిస్తూ రిటైర్ అవుతున్న వారి విశ్రాంత జీవితం హాయిగా, ఆరోగ్యంగా గడవాలని అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ఆకాంక్షించారు. కాన్ఫరెన్స్ హాలులో రిటైరవుతున్న 9 మందిని మంగళవారం ఆయన అబినందించి సన్మానించారు. అందరి విశ్రాంతజీవితం హాయిగా, ఆరోగ్యంగా గడవాలని భగవంతుడు సంపూర్ణఆయురారోగ్యాలను ప్రసాదించాలని పేర్కొన్నారు. విధుల్లో చేరిననాడు పదవీవిరమణ తప్పదని తెలిపారు. జివియంసికి చేసిన సేవలు అభినందనీయంగా వెల్లడించారు.

రిటైర్మెంట్ అయిన బి క్రిష్ణారావు అకౌంట్స్ ఆఫీసర్, వి సత్యనారాయణ అసిస్టెంట్ ఇంజనీరు, బి చింతామణి సీనియర్ అసిస్టెంట్, పి.నాగేశ్వరరావు వర్క్ఇన్స్పెక్టర్, బి.సన్యాసిరావు ఆఫీస్ సబార్డినేట్, పి.హెచ్ వర్కర్లు ఎన్.సాంబమూర్తి, ఎస్ లక్ష్మి, ఎస్ ఈశ్వరరావు పిహెచ్సి, నాన్ పి.హెచ్ వర్కర్ ఎస్ సత్యనారాయణమ్మ, ఎలక్ట్రికల్ హెల్పర్ ఎ రాధ వారు అనుభవాలు, అభిప్రాయాలు తెలియజేశారు.

ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ రిటైర్మెంట్ సన్మాన సభలోనే అందజేయనున్నట్లు వెల్లడించారు.

రిటైర్ అయిన ఉద్యోగులకు శాలువ, మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా వారికి జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in